నమస్తే తెలంగాణ
నాగర్‌కర్నూల్
5 | మహబూబ్‌నగర్, బుధవారం 29 జనవరి 2025 | NAGARKURNOOL

ప్రభుత్వ పథకాల సర్వేలు మాకొద్దు

- పని ఒత్తిడి తగ్గించాలని మాగనూరు మండల జీపీ కార్యదర్శుల విజ్ఞప్తి

మాగ నూరు, జనవరి 28: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పథకాల సర్వేలు ఇక మాకొద్దంటూ మాగ నూరు మండలంలోని పదహారు గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీవో కార్యాలయంలోని సీనియర్ అసిస్టెంట్ వెంకట్రా మఱుకు మంగ ళూరం విన ఱుత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండలంలోని పంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూ.. రెండు నెలల నుంచి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పథకాల సర్వేలన్నింటినీ విజయవంతం చేశామ న్నారు. సర్వేలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో అర్హులు, అనర్హులని గుర్తిం చకుని అంటున్నారు.. కానీ మేము ఇది వరకే వారి స్థితిగతులను యాప్‌లో పొందు పర్చడం జరిగిందని.. ఈ డేటాతో అర్హులు, అనర్హులని ఆన్‌లైన్‌లో గృహ నిర్మాణాల శాఖ వారు చేసుకోవాలని కోరారు. ఆ పని మేము చేయలేమని అదేవిధంగా కొత్తరేషన్ కార్డులకు పంచాయతీ కార్యదర్శులందరం సర్వే చేశామని, కొత్త రేషన్ కార్డులకు మళ్లీ మాకే దర ఖాస్తులు తీసు కోమని చెప్పడం ఎంత వరకు సమంజసమని ఆరో పిం చారు. ఈ విషయంలో పంచాయతీ కార్యదర్శులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని.. అందుకని పంచాయతీ కార్యదర్శులకు పని ఒత్తిడి తగ్గించి సర్వేలు అప్పజెప్పడం సమంజసం కాదని కోరారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డులు, రైతు భోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సర్వేలు ఆయా శాఖల సిబ్బందికి అప్పజెప్పాలని కోరారు. కార్యక్రమంలో మాగనూరు మండలం పలు జీపీల కార్యదర్శులు పాల్గొన్నారు.

మాగనూరులో ఎంపీడీవో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్‌కు వినతిపత్రం అందజేస్తున్న పంచాయతీ కార్యదర్శులు

మరికల్‌లో దారుణ హత్య

- తన భార్యతో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడని దాడి చేసి చంపేసిన వైనం

నవాబ్‌పేట, జనవరి 28: వివా హేతర సంబంధం పెట్టుకు న్నాడనే నెపంతో నలుగురు అన్నదమ్ములు కలిసి బైండ్ల నర్సింహులు(32) అనే వ్యక్తిని కర్రలతో దాడి చేసి దారు ణంగా హత్యచే ఱిన ఘటన మహబూ బ్‌నగర్ జిల్లా నవా బ్‌పేట మండలం మరికల్‌లో మంగ ళవారం చోటుచేసుకున్నది. ఎస్సై విక్రమ్ కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన బైండ్ల నర్సింహులుకు అదే గ్రామానికి చెందిన శమంత అనే మహిళతో కొంతకాలంగా వివాహేతర సంబంధం ఉన్నది. ఇదే విషయాన్ని మనసులో పెట్టు కొని శమంత భర్త జోగు యాదయ్య, అతడి సోదరులు శ్రీను, నర్సింహులు, బాలరాజు తదితరులు కలిసి.. బైండ్ల నర్సింహులు మంగళవారం గ్రామ శివారులోని వ్యవ సాయ పొలం వద్ద పనులు చేసుకుంటూ ఉండగా.. కర్రలతో దాడిచేయగా..

అప స్మారకస్థితిలో పడి ఉందన్నాడు. చికిత్స నిమిత్తం జిల్లా దవా ఖానకు తరలించగా అక్కడ సాయంత్రం మృతిచెందినట్లు ఎస్సై తెలిపారు. మృతుడి భార్య సునీత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై వివరించారు. పట్టపగలే బైండ్ల నర్సిం హులును కొట్టి చంపడంతో మరికల్ గ్రామస్తులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు.

బాలికపై అఘాయిత్యం : పోక్సో కేసు నమోదు

తిమ్మాజిపేట,జనవరి 28: తిమ్మాజిపేట మండలంలోని గ్రామంలో బాలికపై అఘా యిత్యానికి ఒడిగ ట్టిన యువకుడిపై పోక్సో కేసు నమోదు చేసినట్లు ఎస్సై నరేంద ర్‌రెడ్డి తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన బాలిక పదో తరగతి పూర్తి చేసి, ఇంటి వద్ద ఉంటున్నది. అదే గ్రామానికి చెందిన యువకుడు మాయమాటలతో లోబర్చుకొని లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఈ విషయం షీటీం దృష్టికి రాగా, విచారణ అనంతరం తిమ్మాజిపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాలిక కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు యువకుడిపై పోక్సో, రేపు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

నేటి నిరవధిక సమ్మెకు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ మద్దతు

అలంపూర్ చౌరస్తా, జనవరి 28: అలంపూర్ నియోజకవర్గంలోని రాజోళి మండలంలోని పెద్ద ధన్వాడలో ఇథనాల్ కంపెనీ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ నిర్వహిస్తున్న నిరవ ధి సమ్మెకు బుధవారం మద్దతూ తెలు పుతు న్నామని ఎమ్మెల్యే విజయుడు, ఎమ్మెల్సీ చల్లా మొకట్రా విరెడ్డి తెలిపారు. ఇథనాల్ కంపెనీ నిర్మాణం చేస్తే కంపెనీ నుంచి వదిలే వ్యర్థాల మూలంగా పచ్చని పంట పొలాలు, మను షులు, జంతు జీవాలు, తాగునీరు వాతావరణం అన్ని కలు షితమైపోతుం దని.. అందుకు వ్యతిరేకంగా భారీ ఎత్తున జన సమీకరణతో ప్రజలకు మద్దతు తెలు పుతు న్నామని ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ తెలిపారు.

- పాలమూరులో మద్దతు ధర కోసం ధర్నా
- 4 గంటలపాటు ఆందోళన
- బోయపల్లి రైల్వే గేటు వద్ద కర్షకుల బైఠాయింపు
- రోడ్డుకు అడ్డంగా నేలపై పడుకొని నిరసన
- పట్టించుకోని అధికారులు
- రూ.200 ధర పెంపుతో శాంతించిన రైతులు

మార్కెట్ గేటు వద్ద బైఠాయించి, పడుకొని రైతుల నిరసన

మార్కెట్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టిన రైతులు

- రణరంగంగా మారిన జిల్లా కేంద్రం
- పరిస్థితిని సమీక్షించిన ఎస్పీ జానకి

మార్కెట్ ముట్టడి

కడుపుమండిన పల్లీ రైతు

మహబూబ్‌నగర్, జనవరి 28 (నమస్తే తెలంగాణ ప్రతినిధి):/ పాలమూరు : వేరుశనగకు మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం పాలమూరు జిలా కేంద్రంలో రైతులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. సుమారు నాలుగు గంటలపాటు మార్కెట్ కార్యాలయాన్ని దిగ్బంధించారు. అం తటితో ఆగకుండా సమీపంలోని బో యపల్లిగేట్ వద్ద రైల్వేలైన్‌పై ఆందోళన చేపట్టడంతో అటుగా వస్తున్న గూడ్స్ రైల్‌ను లోకో పైలట్ చాకచక్యంగా నిలిపి వేశారు. దీంతో పరిస్థితి ఉద్ధృతంగా మారి ంది. హుటాహుటిన ఎస్పీ జానకి ఆందో ళన చేస్తున్న రైతుల వద్దకు చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. రైల్వేలైన్‌పై బైఠాయించిన రైతులను సముదాయించి మార్కెట్ యార్డ్‌కు తీసుకువెళ్లారు. కాగా రైతులు ఆందోళన చేస్తుంటే పాలకవర్గంతోపాటు అధికార యంత్రాంగం చేష్టలుడికి చూస్తోంది. మార్కెట్ అధికారులు, పాలకవర్గం వ్యాపారులతో కుమ్మక్కవడంతో గిట్టు బాటు ధర దక్కడంలేదని రైతులు ఆరోపిస్తున్నారు. వారం రోజులుగా మహబూబ్‌నగర్ మార్కెట్ యార్డ్‌కు వందల క్వింటాళ్ల వేరుశనగ తీసుకొచ్చినా కొనడం లేదని వ్యాపారులంతా సిండికేట్టై తక్కువ ధరకు అడుగుతున్నారని రైతులు మండిపడ్డారు. కాగా మహబూబ్‌నగర్ మార్కెట్ యార్డ్‌కు తీసుకొచ్చిన పల్లికి ప్రభుత్వం రూ.6,190 ధర నిర్ణయించింది. అయితే వ్యాపారులు మాత్రం రూ.5,700 మాత్రమే ఇస్తామని చెప్పడంతో రైతులు ఆగ్రహించారు. ఈ విషయాన్ని అధికారులు, పాలక వర్గానికి చెప్పినా పట్టించుకోకపోవడంతో మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. పరిస్థితి చేయి దాటిపో తుండడంతో పోలీసు యంత్రాంగం అక్కడికి చేరుకొని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చింది. వివరాల్లోకి వెళితే.. మహబూబ్ నగర్ మార్కెట్ యార్డ్‌కు రైతులు వారం రోజులుగా పెద్ద ఎత్తున వేరుశనగ అమ్మకానికి తీసుకొచ్చారు. మహబూబ్‌నగర్ అర్బన్, రూరల్ మండలంతో పాటు నవాబ్‌పేట, గండీడు, మహ్మదాబాద్ మండలాల నుంచి పెద్ద ఎత్తున వేరుశనగ తరలించి కొనుగోలు కోసం నిరీక్షిస్తున్నారు. అయితే వ్యాపారులు రైతుల వద్ద కొంటున్న సమయంలో తక్కువ తూకం చేస్తూ మోసానికి పాల్పడు తుండడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా మంగళవారం వేరుశనగకు గరిష్ఠ ధర మార్కెట్ అధికారులు రూ. 6,190 నిర్ణయిం చారు. ఈ ధరకు కొనుగోలు చేయక పోవడంతో రైతులకు కోపం తెప్పించింది. మార్కెట్ అధికారులు, పాలకవర్గానికి చెప్పినా పట్టించుకోకపోవడంతో ఆందోళన బాట పట్టారు. కాగా మార్కెట్ యార్డులో వేరుశనగ క్వింటా కు రూ.6,190 గరిష్ఠ ధర.. కనిష్ఠ రూ. 3300గా నిర్ణయి ంచారు. అయితే తేమశాతం ఉందంటూ వ్యాపారులు సిండికేట్‌గా మారి క్వాలిటీ ఉన్న వేరుశనగను కూడా తక్కువ ధరకు కొనుగోలు చేస్తుండడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఇదే విషయాన్ని అధికారులు, పాలకవర్గానికి చెప్పినా పట్టించుకో కపోవడంతో ధర్నాకు దిగారు.

మార్కెట్ కార్యాలయం దిగ్బంధం

వేరుశనగకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేస్తూ వందలాది మంది రైతులు మార్కెట్ కార్యాలయాన్ని దిగ్బంధించారు. సుమారు 4గంటలపాటు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ధర్నాకు దిగారు. అయినా అధికారులు, పాలకవర్గం కార్యాలయంలోనే ఉండి కూడా రైతుల దగ్గరికొచ్చి పరిస్థితి వివరించలేకపోయింది. ఆగ్రహించిన రైతులు సమీపంలోని రైల్వేగేట్ వద్దకు చేరుకొని ఆందోళనను ఉధృతం చేశారు. అంతలోని గూడ్స్ రైలు అటుగా వస్తుండడంతో పరిస్థితి పూర్తిగా అదుపు తప్పింది. పట్టాల మీద వందలాది మంది రైతులు నిలబడి ఆందోళన చేస్తుండడంతో అటుగా వస్తున్న గూడ్స్‌రైలు లోకో పైలట్ వెంటనే రైలును ఆపివేయడంతో ప్రమాదం తప్పింది. విషయం తెలుసుకున్న ఎస్పీ జానకి హుటాహుటిన బోయపల్లి గేటుకు చేరుకున్నారు. అప్పటికే మహబూబ్‌నగర్ రూరల్ సీఐ గాంధీనాయక్, వన్ టౌన్ సీఐ అప్పయ్య నేతృత్వంలో భారీ ఎత్తున పోలీసులు అక్కడికి చేరుకొని ఆందోళన చేస్తున్న రైతులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. పట్టాలపై నుంచి వారిని పక్కకు తీసుకువెళ్లి మార్కెట్ యార్డు గేటు వద్ద ఆందోళన చేయాలని సూచించారు. దీంతో అటుగా వెళ్తున్న వాహనాలన్నీ ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. చివరకు రైతులు మార్కెట్ యార్డును ముట్టడించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

పట్టించుకోని పాలకవర్గం

మహబూబ్‌నగర్ మార్కెట్ యార్డులో కొన్నిరోజులుగా వేరుశనగలు పండించిన రైతులు భారీ ఎత్తున అమ్మడానికి తీసుకోస్తుండగా.. తగిన ఏర్పాట్లు చేయడంలో పాలకవర్గం పూర్తిగా విఫలమైంది. అధికారులు కూడా వస్తున్న వేరుశనగకు మద్దతుధర కల్పించడంలో నిర్లక్ష్యం వహించడంతో రైతులు ఆందోళన బాట పట్టారు. ప్రభుత్వం నిర్ణయించిన ధర ఒకటి అయితే దానికి దాదాపు రూ.600 తగ్గించి కొనుగోలు చేస్తుండడంతో రైతులు అసహనం వ్యక్తం చేశారు. ఇదేమిటని పాలకవర్గాన్ని, అధికారులను నిలదీసినా పట్టించుకోకపోవడంతో మార్కెట్ కార్యాలయం ఎదుట బైఠాయించారు. ఒక దశలో కార్యాలయంలోకి చొచ్చుకు పోయేందుకు ప్రయత్నించారు. అయినా మార్కెట్ చైర్మన్ అనిత అధికారులతో లోపలే ఉండి సమీక్షించుకుంటూ కూర్చుంది. బయట మూడు, నాలుగు రోజులుగా కొనుగోలు కోసం కండ్లల్లో ఒత్తులు వేసుకున్న రైతులకు మద్దతు ధర ఇవ్వకుండా వ్యాపారులు సతాయిస్తుండడంతో ఆందోళన చేశారు. రైతుల ఆందోళన విషయం తెలుసుకున్న పోలీసు యంత్రాంగం వెంటనే అక్కడికి చేరుకొని ఉద్రిక్త పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చింది. దీంతో ఆందోళన బాట హింసాత్మకం కాకుండా రైతులను నచ్చజె చెప్పారు.

క్వింటాకు రూ.200 ధరతో సరి

మార్కెట్ యార్డుకు వారం రోజులుగా వేరుశనగ కాయలు తీసుకొచ్చి రాత్రింబవళ్లు అక్కడే పడుకొని కొనుగోళ్ల కోసం నిరీక్షిస్తున్న రైతులకు మద్దతు ధర ఇవ్వకుండా తూకంలో మోసం చేస్తుండడంతో రైతులు కడుపు రగిలి మండిపోయారు. వ్యాపారులంతా కుమ్మక్కై వేరుశనగకు మద్దతు ధర ఇవ్వకుండా తక్కువ ధర చెల్లిస్తుండడంతో ఆగ్రహం చెందిన రైతులు 4గంటలపాటు ఆందోళన చేపట్టారు. దీంతో దిగివచ్చిన మార్కెట్ అధికారులు, పాలకవర్గం వ్యాపారులతో చర్చించి కేవలం రూ.200 మేరకు పెంచుతామని హామీ ఇచ్చింది. అయినా రైతులు వినలేదు. ప్రభుత్వం నిర్ణయించిన గరిష్ఠ ధరకు వేరుశనగ కొనాలని డిమాండ్ చేస్తూ బైఠాయించారు. చివరకు పెంచిన ధర మాత్రమే ఇస్తామని చెప్పిన వినలేదు. అయితే తెచ్చిన వేరుశనగను వెంటనే కొనుగోలు చేయాలని.. తూకంలో మోసాలు అరికట్టాలని.. కొన్న వెంటనే డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీంతో కొనుగోళ్లు ప్రారంభించారు. రేపటి నుంచి పూర్తిస్థాయిలో వేరుశనగలు కొంటామని ప్రకటించడంతో రైతులు శాంతించారు.

రైతులను అడ్డుకుంటున్న పోలీసులు

రైల్వే గేటు వద్ద రైతుల నిరసన

ఎకరాలో పల్లీ సాగు చేసాం

క్వింటా పల్లి విత్తనాలు రూ.14వేలకు కొనుగోలు చేస్తే.. ప్రభుత్వం మాత్రం రూ.4,200 ధరకు కొనుగోలు చేసింది. పెట్టుబడి ఖర్చు కూడా రావడం లేదు. అప్పు చేసి పంటసాగు చేశాం. కనీసం పెట్టుబడి కూడా రావడం లేదు. ప్రభుత్వం రైతులకు మద్దతు ధర అందించాలి. ప్రభుత్వం దయచేసి కనీస ధర రూ.8వేలపైన కొనుగోలు చేస్తే రైతులకు మేలు కలుగుతుంది.

- కృష్ణవేణి, చెన్నారం, మద్దూరు మండలం

మద్దతు ధర లేక ధర్నా చేశాం

మార్కెట్‌కు ధాన్యం తెచ్చినాక మద్దతు ధర ఇవ్వాలని అడిగినా అధికారులు పట్టించుకోలేదు. క్వింటా విత్తనాలు వేయడానికి రూ.15వేలు పెట్టి కొనుగోలు చేస్తే ప్రభుత్వ మద్దతు ధర రూ.6190 ఇస్తామంటుండ్రు. పల్లి పండించడానికి పెట్టుబడి కూడా రావడం లేదు. గతపంట రూ.8వేల పైన పోయింది. ఇసారి చాలా తక్కువ ధరకు కొంటుండడంతో నష్టపోతున్నాం. ప్రభుత్వ మద్దతుబాటు ధర అందించాలి.

- కరుణాకర్‌రెడ్డి, వెన్నచేడ్, గండీడ్ మండలం

కౌలుకు పదెకరాల్లో పల్లీ పండించా..

పదేకరాల్లో 70సంచుల పల్లీ పండింది. ప్రభుత్వ ధర రూ.4800 క్వింటా ధర పలికింది. నేను రూ.3ల క్షలకు పైగా పెట్టుబడి పెట్టిన. ఇప్పుడు అమ్మిన ధర పెట్టుబడి ఖర్చు కూడా వస్తలేదు. రూ.2ల క్షల పైగా నష్ట పోతున్నాం. మద్దతు ధర కోసం నిరసన చేస్తుంటే పోలీసు లొచ్చి తోస్తు న్నారు. కనీసం పెట్టుబడి ధర కూడా రాకుంటే మేము ఎలా జీవిం చాలి. ప్రతి రైతు ఈ ధరకు కన్నీరు పెడుతుండు. దయచేసి ప్రభుత్వం రైతులకు మద్దతు ధర అంద జేసి ఆదుకోవాలి.

- వెంకటప్ప, నిడ్జింత, కొత్తపల్లి మండలం, నారాయణపేట

నానేల ప్రదర్శన తిలకిస్తున్న హెచ్‌వోడీ తదితరులు

ఎంవీఎస్‌లో హిస్టరీ ఎగ్జిబిషన్

- పురాతన, మధ్య, ఆధునిక చరిత్ర అంశాలపై 60 ప్రదర్శనలు

మహబూ బ్‌నగర్ కలెక్టరేట్, జనవరి 28: పురాతన కాలం నుంచి నేటివరకు విస్తృత కాలక్రమానుగత చరిత్ర ఉట్టిపడేలా ఎంవీఎస్ ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్ డిగ్రీ కళాశాలలో మంగళవారం 'హిస్టరీ ఎగ్జిబిషన్' నిర్వ హించారు. విద్యార్థులు పురాతన నాగరికతలు, మధ్య, ఆధునికయుగాలు, సమకాలీన ఘటనలను ప్రదర్శిం చారు. కాల క్రమ పరిధి మానవ సమా జాల అభివృద్ధి, పరిణామాన్ని అర్థం చేసు కోవ డానికి దోహదపడేలా అనేక రకా ల్లో అంశాలపై విశదీకరించారు. ప్రాంతాల సంఘటనలు, నాగరికత, సంస్కృతి, సంప్ర దాయాలు, మానవ జీవితంలో సామా జిక అంశాలపై అధ్యాపకులు విద్యార్థులకు వివరిం చారు. వివిధ దేశాలు, ఖండాలు, నాగరితల చరిత్రలు, ఆయా కాలాల్లో నానేల విని యోగం, వాటి రూపాలు ప్రదర్శించారు. మొత్తం 60 రకాలైన ప్రదర్శనలు ఆకట్టుకు న్నాయి. ముఖ్య అతిథిగా హాజ ర్ కళా శాల ప్రిన్సిపాల్ డా.కె.పద్మావతి మాట్లాడుతూ.. చరిత్రను ముందు తరాలకు అందించాలని సూచించారు. చరిత్ర మేథో, సాంస్కృతిక ఉద్యమాలు, ఆలోచనలు, తత్వాలను అన్వేషిస్తుందన్నారు. చరిత్రకారులు శాస్త్రీయ పురోగతి, కళ, సాహిత్యం, మేధో ధోరణులను అధ్యయనం చేసేలా ప్రోత్సహిం చాలని కోరారు. కార్యక్రమంలో హిస్టరీ హెచ్‌వోడీ డా.శివప్ర సాద్, అధ్యాపకులు ఆరీఫా, శివ శుకర్, రాఘవేందర్, కురు మూర్తి, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

గోల్కొండ కోట నమూనా

తల్లి మందలించిందని..

- అనంతపురంలో ఉరేసుకొని విద్యార్థిని ఆత్మహత్య

గద్వాల అర్బన్, జనవరి 28 : రోజూ కాలేజీకి వెళ్లి బాగా చదువుకోవాలని తల్లి మందలిం చడంతో అవమాన భారంగా భావించిన కూతురు మనస్తాపంతో ఉరేసు కొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన గద్వాల మండలంలో చోటుచేసుకున్నది. గద్వాల రూరల్ ఎస్సై శ్రీకాంత్ కథనం మేరకు.. గద్వాల మండలం అనంత పురం గ్రామానికి చెందిన బోయ పావని(16) వనపర్తి జిల్లా కేంద్రంలోని విజ్ఞాన్ జూనియర్ కాలేజీలో ఇంటర్ చదువుతోంది. విద్యార్థిని కళా శాలకు సక్రమంగా వెళ్లకపోవడం.. చదువుపై ధ్యాస పెట్టక పోతుండడంతో సోమవారం ఉదయం తల్లి మణెమ్మ మందలించింది. 'నీకు రూ.వేలకు వేలు ఫీజులు చెల్లిస్తున్నాం.. నీవు మంచిగా చదువుకోవాలి కదా'.. అని పావనిని మందలించి కూలి పనులకు వెళ్లింది. తర్వాత మనస్తాపం చెందిన బాలిక అవమానంతో మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసు కొని ఆత్మహత్యకు పాల్పడింది. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృత డోన్ని పోస్టుమార్టానికి తరలించారు. కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

మహబూబ్‌నగర్ పట్టణ వ్యూ

కార్పొరేషన్‌గా పాలమూరు

- ఉత్తర్వులు జారీ చేసిన సీడీఎంఏ
- బీఆర్ఎస్ హయాంలోనే ప్రతిపాదనలు
- కొత్తగా 60 వార్డులతో అప్‌గ్రేడ్
- కేసీఆర్ ప్రభుత్వంలోనే అడుగులు

మహబూ బ్‌నగర్ మున్సిపాలిటీ, జనవరి 28: మున్సిపాలిటీగా ఉన్న పాలమూరు ఇక నుంచి కార్పొరేషన్‌గా మారనున్నది. మహబూ బ్‌నగర్ మున్సిపాలి టీతో దివిటిపల్లి, జైన ల్లీ పుల్ జీపీలను విలీనం చేస్తూ మొత్తం 60 వార్డులుగా నిర్ణయిస్తూ మున్సిపల్ కార్పొరేషన్‌గా అప్‌గ్రేడ్ చేస్తూ కమిషనర్, డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (సీడీఎంఏ) డా.టీకే. శ్రీదేవి సోమవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలో ఇప్పటికే మహబూ బ్‌నగర్, భూత్పూర్, బాదేపల్లి(జడ్చర్ల) మున్సిపాలి టీలు ఉండగా.. కొత్తగా దేవరకద్రను మున్సిపాలి టీగా ఏర్పాటు చేశారు. ఈ నేప థ్యంలోనే మహబూ బ్‌నగర్ మున్సిపాలి టీ కార్పొరేషన్‌గా ఉన్న తీరుస్తూ అదనంగా దివిటిపల్లి, జైన ల్లీపుల్ జీపీల పరి ధిలోని గ్రామాలను విలీనం చేశారు.

బీఆర్ఎస్ హయాంలోనే ప్రతిపాదనలు

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక మహబూ బ్‌నగర్ మున్సిపాలిటీ వేగవంతంగా అభివృద్ధి దిశగా పయనిం చింది. హైదరా బాడ్‌కు వంద కిలో మీటర్ల దూరంలో జాతీయ రహదారులు, రైలుమార్గాలు ఉండడంతో వ్యాపార, వాణిజ్యపరంగా పాల ములు గ్రేడ్-1 మున్సిపాలి టీగా అ భివృద్ధి చెందింది. వ్యవ సాయ, వ్యవ సాయేతర భూములకు కూడా భారీ డిమాండ్ ఉంది. మున్సిపాలిటీ జనాభా సుమారు 3.40ల క్షలు దాటింది. కార్పొరేషన్‌కు కావాల్సిన అన్ని రకాల అర్హతలు ఉండడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. అసెంబ్లీ ఎన్నికలకు ముందే బీఆర్ఎస్ మున్సిపాలి టీ కార్పొరేషన్‌గా మారుస్తున్నట్లు ప్రక టి చిం ది. ఎన్నికలు రావడంతో అది కార్యరూపం దాల్చలేదు. కొత్త ప్రభుత్వం కొలువుదీరినా నాన్చుతూ వచ్చి.. ఎట్ట కేలకు ఏడాది తర్వాత ఆమోదం తెలిపింది. ఈ నూతన నగరపాలక సంస్థకు సంబం ధించిన కార్యాలయాలు, ఉద్యోగుల కేటా యింపు తదితర అంశాలపై పూర్తి స్థాయిలో స్పష్టత రావాల్సి ఉంది.

విలీన జీపీల దస్త్రాల సేకరణపై ప్రత్యేక దృష్టి

మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీన గ్రామ పంచాయతీల సమగ్ర దస్త్రాలు, నివేదికల వివరాలు వెంటనే సేకరిం చాలని కార్పొరేషన్ అధికారులను సీడీఎంఏ ఆదేశించారు. ఇక నుంచి ఆయా జీపీల్లో మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ నేమ్ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. దీంతోపాటు గ్రామ పంచాయ తీ మినిట్ బుక్స్‌ను నిలిపివేయడం తోపాటు పంచాయ తీ ప్రొపై ల్, పనిచేస్తున్న ఉద్యో గు వివరాలను దివిటిపల్లి, జైన ల్లీపుల్ జీపీల కార్యనిర్వాహణ అధికారి, ప్రత్యేకా ధికారి నుంచి తీసు కోవాల్సి ఉంటుంది. మహబూ బ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పేరుతో కొత్తగా బ్యాంకు ఖాతాలు తెరవాలి. ప్రస్తుత బ్యాంకు ఖాతాలన్నింటినీ మూసి వేయాల్సి ఉంటుంది. ఆయా పంచాయతీలకు సంబం ధిం చి స్థిర, చరాస్తు వివరాలు, డిపాజిట్లు, పెట్టు బడులు, పంచాయతీ పన్నులు, నాన్ టాక్స్‌ల డీసీబీని చూపే స్టేట్‌మెంట్, పంచాయతీల్లో కొన సాగుతున్న పథకాల వివరాలను చూపే ప్రక టనలు, పనులు, మెటీరియల్స్ బిల్లులు, మూడేళ్లల్లో జారీ చేయ బ డిన భవనాలు, లేఅవుట్‌కు సంబంధిం చి అనుమతులు, ఫిబ్రవరి 6లోగా కార్పొరేషన్ అధికారులు సేకరిం చాల్సి ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

మహబూబ్‌నగర్‌లోని మున్సిపల్ కార్యాలయం

SVS హాస్పిటల్ మహబూబ్‌నగర్
ఉచిత వైద్య శిబిరం - Free Health Camp
29-01-2025 (బుధవారం) నుండి 03-02-2025 (సోమవారం) వరకు
అడ్మిట్ అయిన పేషెంట్లకు, సాధారణ వైద్య పరీక్షలు ఉచితంగా చేయబడును.
Gen. Medicine - జీవి, మధు మేహం (డయాబెటిస్), పక్ష వాతము, నిరంతర జ్వరం వంటి వ్యాధులకు రోగ నిర్ధారణ పరీక్షలు, చికిత్సలు.
Gen.Surgery - అపెండిక్స్, డైరాయిడ్, వరిబీజము, పైల్స్, పిత్తాశయం లో రాళ్లు, హెర్నియా, రోగ నిర్ధారణ పరీక్షలు, శస్త్ర చికిత్సలు.
OBG - గర్భసంచి ఆపరేషన్, రొమ్ము పై గడ్డలు, రొమ్ము క్యాన్సర్ నిర్ధారణ, సాధారణ కాన్పులు, ఇతర స్త్రీ సంబంధిత వ్యాధులకు పరీక్షలు, శస్త్ర చికిత్సలు.
Orthopedics - విరిగిన ఎముకల శస్త్ర చికిత్సలకు ఉచిత వైద్య పరీక్షలతో ఆపరేషన్లు.
Pediatrics - చిన్న పిల్లల మెదడు, గుండె, నరాలు, కిడ్నీ, కంటి (Ophtal), ముక్కు, చెవి, గొంతు (ENT), ఎముకల రోగ నిర్ధారణ పరీక్షలతో వైద్యం.
Pulmonology - ఆస్తమా, దగ్గు, దమ్ము, ఆయాసము, నిమోనియా, టీబీ / సిగరేట్, పొగాకు తో కలిగే దీర్ఘ కాలిక ఊపిరితిత్తుల జబ్బులకు రోగ నిర్ధారణ పరీక్షలతో వైద్యం.
Psychiatry - ఫిట్స్, మూర్ఛరోగం, దీర్ఘకాలికమైన తల, నరాల బలహీనత, కల్లు, సారా, ధూమపానం అలవాటు మానలేక పోవడము వంటి సమస్యలకు నిర్ధారణ పరీక్షలతో వైద్యం.
Dermatology - దీర్ఘ కాళిక చర్మ సంబంధిత వ్యాధులకు, ఉచిత వైద్య చికిత్సలు.
గమనిక : అన్ని రకాల వైద్య మరియు శస్త్ర చికిత్సలకు మందులు షేషంట్లే భరించవలెను. శస్త్ర చికిత్సలలో 50% రాయితీ ఇవ్వబడును. ఆరోగ్యశ్రీ వర్తించే చికిత్సలకు మందులు, శస్త్రచికిత్సలు ఉచితం.
వివరాలకు: 6303444232,7893888529 మొబైల్ పై సంప్రదించగలరు.
మెడికల్ సూపరింటెండెంట్
SVS హాస్పిటల్, మహబూబ్‌నగర్